


నవభూమి

తెలంగాణ

అనుబంధం

13 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై

# చర్యలు తీసుకోండి

- రు.100 కోట్ల రూపాయల విలువ చేసే, బౌరంపేట్ కమాన్ కృత్వ చెరువు వద్ద అక్రమ నిర్మాణాలకు ఎంఆర్ఓ సహకారమన్న ఆరోపణలు
- ఎమ్మార్వోపై జిల్లా కలెక్టర్‌కు బిజెపి నాయకుల ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ఎన్ఓసి పొందిన నర్సింగ్ రావు పహనీలో లేకపోవడం ఆశ్చర్యం,?

బాచ్ పల్లిలో ఆకృతి కనేక్షన్ కు అనుమతి ఇచ్చిన హెచ్ ఎండిఎ సర్వే నెంబర్ 454,,4వందల గజాలు ప్రభుత్వం భూమిని ఆక్రమించుకుని ఆ ప్రొచ్ రోడ్డు గా చూపించడం పై హెచ్ ఎండిఎ సైట్ విజిట్ ఆఫిస్.సుదీర్ ప్రభుత్వం భూమిని అప్రోచ్ రోడ్డు కు చూపించడంపై అడిషనల్ కమీషనర్,బాచ్ పల్లి రెవెన్యూ అధికారులను కలిసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ బిజెపి నాయకులు కోలారు

అప్రోచ్ రోడ్ లేకుండా ఆకృతి కన్స్ట్రక్షన్ కు అనుమతిచ్చిన హెచ్ఎండిఏ

బాచుపల్లి మండలం సర్వేనెంబర్ 454 ప్రభుత్వ భూములో 400 గజాల స్థలం ఆక్రమించుకొని, అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని ఆకృతి కన్స్ట్రక్షన్ హెచ్ఎండిఎ నుంచి అక్రమ అనుమతులు పొందడం పై ఫిర్యాదు చేయడమే కాకుండా, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454లో 1.34 ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేసే రక్షించాలని, అదేవిధంగా హెచ్ఎండిఏ సైట్ విజిట్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ఆకృతి కన్స్ట్రక్షన్ కి అప్రోచ్ రోడ్ లేకున్నా ప్రభుత్వ భూమిని అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ అనుమతులు ఇవ్వడం పై అడిషనల్ కమిషనర్ కు తెలియజేయడమే కాకుండా బాచుపల్లి రెవెన్యూ అధికారులు కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ పై ఆకృతి కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరడం జరిగింది, ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకుంటే హైడ్రాకు అతి త్వరలోనే ఫిర్యాదు చేస్తామని ఆకుల సతీష్ మరియు పీసరి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.సర్వే నెంబరు ఒకటి, భూమి మరొక దగ్గర (166అ/9)ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ సర్వేనెంబర్ 166/9 పేరుతో 4.13 ఎకరాల విలువగల ప్రభుత్వ భూమి బౌరంపేట పాత కమాన్ వద్ద అక్రమ రెవెన్యూ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్ ఓ సి పొందిన నర్సింగరావు అనే వ్యక్తి పాహనీలో నందు ఎక్కడ కూడా లేకపోవడం అదేవిధంగా 166/9 సర్వే నెంబర్ క్రీక్ స్కూల్ వద్ద రావడం అదేవిధంగా ఈ సర్వే నెంబర్ ఇంతకుముందే వేరే వారికి కేటాయించడం సర్వేనెంబర్ క్రీక్ స్కూల్ వద్దా,ఇటీవల కాలంలో కిలోమీటర్ దాటి తత్వ చెరువు వద్ద దర్జాగా రెవెన్యూ స్కెచ్, సర్వే లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా కత్వ చెరువు వద్ద (166/1) ఆక్రమించుకొని గతంలో రెండు సార్లు కూల్చిన, నిర్మాణ పనులు చేయడం కాకుండా షెడ్డు నిర్మాణం చేయడం పై అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం మే కాకుండా, నర్సింగరావు కేటాయించిన ఎక్స్ సర్వీస్ మెన్ కోట ఎన్ఓసి కాఫీ ఒరిజినల్ లేక నకిలీ దా అని పరిశీలించాలని,100 కోట్లా రూపాయల విలువ చేసే బౌరంపేట కమాన్ కత్వ చెరువు వద్ద ఆక్రమణ, అక్రమ నిర్మాణం పనులకు ఎమ్మార్వో సహకరించడంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

తక్షణమే స్పందించిన అడిషనల్ కలెక్టర్ నిర్మాణ పనులు కూల్చివేయాలని ప్రభుత్వ భూమి బోర్డు పెట్టాలని అవసరం అయితే కోర్టుకి కౌంటర్ ఫైల్ చేయమని 166/9 ఎన్వోసీని పరిశీలించమని దుండిగల్ ఎమ్మార్వో అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, పీసరి కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ సర్వేనెంబర్ 166/9 పేరుతో 4.13 ఎకరాల విలువగల ప్రభుత్వ భూమి బౌరంపేట పాత కమాన్ వద్ద అక్రమ మరియు రెవెన్యూ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎన్ ఓ సి పొందిన ఇవి నర్సింగరావు అనే వ్యక్తి పాహనీలో నందు ఎక్కడ కూడా లేకపోవడం పాల్గొన్నారు.%ఔజూ%:11496/2024 హైకోర్టు తీర్పు నందు కూడా ఆర్డీవో కలెక్టర్ దీనిపైన పూర్తి స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకునే అవకాశం ఇచ్చిన ఎం దుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాలేని పరిస్థితి ఏర్పడింది.








## గాంధీ-కౌశిక్ రెడ్డి మధ్య

# మాటల యుద్ధం

- సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఘర్షణ వాతావరణం
- ఇరువురు ఎమ్మెల్యేల నివాసాల వద్ద ఉద్రిక్తత
- పాడి ఇంటిపై ఆరెకపూడి అనుచరుల దాడి
- రాళ్లు, టమాటలు, కోడిగుడ్లు విసిరిన అనుచరులు
- ఇంటి అద్దాలు, పూల కుండీలు ధ్వంసం
- చెప్పులు, కుర్చీలు విసిరిన బీఆర్ఎస్ నాయకులు
- ఎమ్మెల్యే గాంధీ సహా 30 మంది నాయకులపై కేసు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 12:** శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ నియామకం కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల మధ్య చిచ్చు రేపింది. పీఏసీ చైర్మన్ గా నియామకమైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిల సవాళ్లు ప్రతి సవాళ్లతో రాజకీయ వాతావరణం వేడెక్కి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే గాంధీ ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించడంతో వివాదం మొదలైంది. దానికి ప్రతి సవాల్ గా కౌశిక్ రెడ్డి బ్రోకర్ గాడు, బచ్చాగాడు, దుర్మార్గుడు, చిల్లరగాడు అంటూ తీవ్ర పదజాలంతో కౌశిక్ రెడ్డిపై ఎమ్మెల్యే గాంధీ విరుచుకుపడడంతో వివాదం తారాస్థాయికి చేరింది. 11 గంటలకు కౌశిక్ రెడ్డి నా ఇంటికి రాకుంటే నేనే ఆయన ఇంటికి వెళతానని ఎమ్మెల్యే గాంధీ ఛాలెంజ్ చేయడమే కాకుండా పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా కొండాపూర్ లోని రాజరాజేశ్వరీ నగర్ లో గల కొల్ల లగ్జూరిస్ గేటెడ్ కమ్యూనిటీ వద్దకు చేరుకున్నారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులతో సహా వంద మందికి పైగా అనుచరులతో కలిసి పోలీసులను తోసిపడేసి, గేట్లు బద్దలుకొట్టి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విల్లా వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే గాంధీ మద్దతుదారులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులపై కోడిగుడ్లు, టమాటాలు విసిరారు. పూల కుండీలు పగులగొట్టి ఇంటి అద్దాలు ధ్వంసం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతుగా వచ్చిన వివేకానంద నగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్, రవీందర్ రెడ్డి, రోజా, పావని తదితరులు ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే గాంధీ అక్కడే బైఠాయించి కౌశిక్ రెడ్డి వచ్చేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ ఎమ్మెల్యే




గాంధీ ఇక్కడే బైఠాయించడంతో మరింత ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పరిస్థితి చేయి దాటి పోతుందని గమనించిన గచ్చిబౌలి పోలీసులు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి నార్సింగి పోలీసు స్టేషనుకు తరలించారు. ఎమ్మెల్యే గాంధీ, నలుగురు కార్పొరేటర్లు సహా మొత్తం 30 మందిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి అనంతరం స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు.

కాగా ఎమ్మెల్యే గాంధీ, ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే హరీష్ రావు, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, నేతలు సైబరాబాద్ కమీషనరేట్ ముందు ధర్నా చేయడంతో గందరగోళానికి దారితీసింది. కేసు నమోదు చేశామని పోలీసులు ఎఫ్ఐఆర్ కాపీ చూపించి వెళ్లిపోవాలని చెప్పిన అలాగే బైఠాయించారు. హత్యాయత్నం కేసు నమోదు చేసి ఎమ్మెల్యే గాంధీని అరెస్టు చేసిన తర్వాతనే ఇక్కడి నుండి వెళ్తామని భీష్మించడంతో బలవంతంగా రెండు పోలీసు వ్యాన్లలోకి ఎక్కించారు. అనంతరం అరెస్టు చేసిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులను పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం గచ్చిబౌలిలోని మాదాపూర్ డిసిపి కార్యాలయానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరుకుని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## కోరకల్‌లో మెడికల్ క్యాంపు



**వాజేడు సెప్టెంబర్ 12 నవభూమి:-** మండల కేంద్రంలో పేరూరు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి రహిల్ ఆదేశాల మేరకు కోరకల్ గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు తగు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వర్షాకాల సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మురికి గుంటలలో నీరు నిలవ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు.ఎమ్ ఎల్ హెచ్పి నవీన్, ఏఎన్ఎం శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీను మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విస్తృత వాహన తనిఖీలు: వాజేడు ఎస్సై ఆర్ హరీష్



**వాజేడు సెప్టెంబర్ 12 నవభూమి:-** మండల కేంద్రంలో వాజేడు ఎస్సై ఆర్ హరీష్ గురువారం విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలో భాగంగా పాయబట్ల 163 జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించగా చెరుకూరు గ్రామానికి చెందిన మడప ప్రవీణ్ అను వ్యక్తి పల్సర్ ఎన్ఎస్ 200 టీజీ 035258 అను నెంబర్ నెంబర్ గల ద్విచక్ర వాహనంపై అతి వేగంగా రేస్ గా నడుపుతున్న వ్యక్తిని ఆపి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వేగంగా వెళ్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. యువకులు ఎవరైనా వాహనాలను అతివేగంగా నడిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని వాజేడు ఎస్సై హెచ్చరించారు.

## బాధ్యతలు చేపట్టిన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మర్పల్లి :నవభూమి:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోమినిపేట సీఐ నవీన్ కుమార్ ను వికారాబాద్ జిల్లా నాయకులు మరియు మర్పల్లి మండల పార్టీ నాయకులు గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుప్పెం అందజేసినట్లు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ సంజీవరెడ్డి గంగారపు గోపాల్ ఈశ్వర్ జనార్ధన్ పాల్గొన్నారు

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**ఏన్కూరు, నవభూమి, సెప్టెంబర్ 12 :** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ బాదావత్ రవి తెలిపిన వివరాలు ప్రకారం శ్రీ రామగిరి గ్రామానికి చెందిన దుగ్గినేని రామారావు బుధవారం సాయంత్రం సమయంలో తన పత్తి చేను మరియు వరి పొలం కు నీళ్లు పెట్టేందుకు కరెంట్ మోటర్ వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కరెంట్ వైరు కాలుకి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.

## దాతల సహకారంతో చిన్నారులకు 21 లక్షల సహాయం

- నెలరోజుల క్రితం తల్లి మరణం, అనాధగా మారిన పిల్లలు.
- ఇంస్టాగ్రామ్‌లో సహాయం చేయాలని వేడుకోలు
- వీడియో చూసి 21 లక్షల రూపాయలు దాతల సహాయం
- బొజ్జన్నపేట చిన్నారుల పేరుపై ఎస్బిఐ బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్
- హ్యాట్సాఫ్ రఘు అంటూ నెటిజన్ల ప్రశంశలు.










**కురవి సెప్టెంబర్11 నవభూమి:** తల్లి మరణంతో ఆ పిల్లలు అనాధ అయిపోయారు అమ్మ...... ఆకలేస్తుంది ఎక్కడికి వెళ్లావు అంటూ మరణించిన తల్లి ఫ్లెక్సీ పట్టుకుని ఏడుస్తున్న ఆ చిన్నారుల ఆర్తనాదాలు పలువురిని కంటతడి పెట్టించాయి. కానీ ఆ గ్రామంలో చుట్టుపక్కల వారు ఏ ఒక్కరు స్పందించలేదు. వారి ఆర్తనాదాలు కురవి గ్రామంలో నివసిస్తున్న యువకుడు గంగరబోయిన రఘు చెవిలో పడ్డాయి. వారి పాలిట దేవుడయ్యాడు, వారి పరిస్థితిని చూసి చలించిపోయిన రఘు వెంటనే రెండు నిమిషాల నిఘంటువును తయారు చేసి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు. అంతే ఆయన విశ్వసనీయతపై పలువురు స్పందించి రాష్ట్రవ్యాప్తంగా, వివిధ దేశాల్లో స్థిరపడిన తెలంగాణవాదులు బొజ్జన్నపేట చిన్నారులను ఆదుకోవాలనే కోరిక మేరకు వారు ఎకౌంట్లో దాతలు డబ్బులు జామచేసారు. 15 రోజుల్లో 21 లక్షల రూపాయలు దాతలు సహకారం అందించి ఆ పిల్లలకు మరో భవిష్యత్తుని అందించి తల్లి లాంటి భారం మోసారు, పిల్లల భవిష్యత్తుకు ఆ డబ్బులు ఉపయోగమవుతుందని ఎంతోమంది రఘును కొనియాడారు ఈ సందర్భంగా వచ్చిన డబ్బును పిల్లల పేరిట మహబూబాబాద్ ఎస్బిఐ బ్యాంకు ఫిక్స్డ్ డిపాజిట్ చేసినట్లు ఆ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్ బాండ్ గంగరబోయిన రఘు కి అందరి సమక్షంలో అందించారు. డిపాజిట్ చేసిన ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ ను జిల్లా ఉన్నత అధికారుల సమక్షంలో ఆ కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తనపై విశ్వసనీయతో దాతల సహకారం కావాలని ఇంస్టాగ్రామ్ ద్వారా కోరగా స్పందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాతృత్వంతో ప్రతి ఒక్కరు చలించి హ్యాట్సాఫ్ రఘు అంటూ మరింత మందికి సహాయాన్ని అందించాలని పలువురు అభినందిస్తూ సోషల్ మీడియాలలో ప్రశంసలు పొందుతున్నారు. తనలాగే సామాజిక మాధ్యమంలో పేదలకు వెన్నుదన్నుగా నిలబడాలని పలువురిని వేడుకున్నారు. నిజంగా రఘు మనసు ఎంత గొప్పదో..... కదా!! ఈ కార్యక్రమంలో దుడ్డెల వినోద్ కల్లెపు పవన్, చింతమల్ల యాకన్న, రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి చేనేత సంఘాల పాలాభిషేకం

**చొప్పదండి, సెప్టెంబర్ 12 (నవభూమి):** చొప్పదండి మండల వస్త్ర ఉత్పత్తి సంఘం, కార్మిక సంఘం, చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫ్లెక్సికి పాలాభిషేకం చేశారు.హైదరాబాదులో ప్రారంభించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్స్ టైల్ హైండు లూమ్ టెక్నాలజీ సంస్థకు స్వతంత్ర సమరయోధుడు స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు. నేతన్నలకు 30 కోట్ల రూపాయలు రుణ మాఫీ, ఈ సంవత్సరం ఒక కోటి 30 లక్షలు చీరల ఆర్డర్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేతకు చేయూత పథకం కింద 290 కోట్లతో సహా నేతన్నల కోసం పెండింగ్ బిల్లులతో కలిపి మొత్తం రూ. 335 కోట్లు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నేతన్నలు వృత్తిమీద ఉన్నన్ని రోజులు 5 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేసినందుకు తమ సంతోషం వ్యక్తం చేశారు. చొప్పదండి చేనేత సహకార సంఘంలోగురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్నం మునిందర్, ప్రధాన కార్యదర్శి ఇప్పనపెల్లి రాజేశం, గౌరవాధ్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్,



ఉపాధ్యక్షులు అనుమల్ల లక్ష్మీరాజం మెరుగు ఓదెలు,ఎలిగేటి గంగరాజు, చెట్టిపల్లి రాజ కోమిరెల్లి,ఎనగందుల మల్లేశం, చెట్టిపెల్లి వెంకటస్వామి, కట్ల నాగరాజు ,కార్మిక సంఘం అధ్యక్షులు ఎలిగేటి కృష్ణ హరి, మారంపెల్లి నాగభూషణం, దూస నరసింగం, చిట్యాల సత్యనారాయణ సహకార సంఘం అధ్యక్షుడు అనుమల నరసయ్య, మేనేజర్ సిరిపురం జనార్ధన్, ఇంటి భూమయ్య పాల్గొన్నారు

## ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డికి స్వాగతం

**రుద్రంపూర్ సెప్టెంబర్ 12 నవభూమి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం పర్యటనలో భాగంగా వచ్చిన సందర్భంగా సింగరేణి ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాలోని, ఏరియా వర్క్ షాప్ వచ్చిన సందర్భంగా వారికి శాలువా, బొకేతో ఘన స్వాగతం పలికిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్ టియుసి నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులకు సొంతింటి పథకం మరియు ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన అంశాలపై పార్లమెంట్లో మాట్లాడతానని, సింగరేణిలో ఉద్యోగులకున్న సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడతాన ని ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది. ఐ ఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ,సింగరేణి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఎలక్షన్స్ ఏదైనా సరే విజయం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంతోనే, ఎలక్షన్లలో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్మిక సమస్యలను అధికమించుటలో ఐ ఎన్ టి యుసి ముందు వరుస లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ళ మురళి, నాగ సీతారాములు, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ బోడ శంకర్, టి.అనిల్, చీకటి కార్తీక్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, గోపు కుమార స్వామి,

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 12 నవభూమి)** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఏ జోన్ రామ్ నగర్ కు చెందిన తేజశ్రీ (33) వివాహిత ఇంట్లో ఎవరు లేని సమయంలో పై కప్పు దూలానికి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ఆమె భర్త రాజ్ కుమార్,అక్క జి.శారద,బావ కనకయ్య,అమ్మ కనకమ్మ మానసికంగా వేధించేవారని, మనస్థాపం చెందిన ఆమె ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీస్ సిబ్బందిపై అనుచిత ప్రవర్తన చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### మద్యం మత్తులో అర్ధరాత్రి పోలీసులకు తప్పుడు ఫోన్ కాల్ చేస్తూ హల్ చల్

### విచారణకు వచ్చిన పోలీస్ కానిస్టేబుల్‌ను నెట్టివేసిన నిందితుడు.

### తన చుట్టూ పోలీసులు తిరగాలంటూ అర్ధరాత్రి ఇబ్బంది పెట్టిన భావుసింగ్



**కురవి సెప్టెంబర్ 12 నవభూమి:** పోలీసులకు తప్పుడు ఫోన్ కాల్స్ చేస్తూ ఇబ్బంది పెడుతు, అనుచితంగా ప్రవర్తన చేసి కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ ఓ ప్రకటనలో తెలిపారు. కురవి ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల మేరకు ధారవత్ తండాకు ధారావత్ భావూసింగ్ సెప్టెంబర్ ఒకటో తారీకు మధ్యరాత్రి రెండు గంటల సమయం ప్రాంతంలో వరుసబెట్టి 12సార్లు డయల్ 100 కు కాల్ చేస్తుండగా విచారణకు వెళ్లిన కానిస్టేబుల్ కాశీరాంను ఇక్కడ, అక్కడ ఉన్నానంటూ మభ్యబెడుతుండగా.., అబద్ధపు కాల్స్ ఎందుకు చేస్తున్నావ్ అనీ ప్రశ్నించగా నేను అట్లనే చేస్తాను రా, మీరు రావాలి, నా చుట్టు తిరగాలి అంతే అంటూ బ్లూ కోల్ట్ లో ఉన్న కానిస్టేబుల్ కాశిరాం నెట్టివేసినట్లు, పోలీసులు తన చుట్టూ తిరగాలంటూ అర్ధరాత్రి హల్చల్ చేశారనే కానిస్టేబుల్ కాశీరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ అనంతరం గురువారం కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు.

# చొప్పదండిలో పోషణ మాసం కార్యక్రమం



**చొప్పదండి,సెప్టెంబర్12(నవభూమి):** ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో చొప్పదండి అంగన్వాడీ ఏడవ సెంటర్లో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేశారు. పోషకాహార ప్రాముఖ్యత,కిచెన్ గార్డెన్,రక్త హీనత,పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించారు. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమాదేవి, మెప్మా ఆర్ పి లు పుష్ప, సాజిద, చంద్రకళ, లావణ్య, ఆశ, శ్రీలత పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు సాలువతో సన్మానం

- తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టిబిఏఎస్

**వాజేడు సెప్టెంబర్ 12 నవభూమి :-** వాజేడు మండల నూతన తాహసిల్దార్ వీరభద్ర ప్రసాద్ కు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టిబిఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు ఎల్టి ఆర్ 1/59 1/70 చట్టాలు అమల్లోకి వచ్చి 54 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఏజెన్సీ ప్రాంత ఎల్టి ఆర్ 1/591/70 చట్టాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. ఇకనైనా రెవెన్యూ పంచాయతీ అధికారులు ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలుపరుస్తూ వలస గిరిజనేతరులను ఏజెన్సీ ప్రాంతంలోకి నిషేధించాలని వారి యొక్క అక్రమ స్థిర నివాసాలు భవనాలను తక్షణమే కూల్చివేయాలని అన్నారు.లేని పక్షంలో దశలవారీగా తెలంగాణ




భూమిపుత్ర ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మద్ద నరసింహులు, తాటి లక్ష్మణ్, గుర్రపు సాయి, యాలం నితిన్, యాలం కిరణ్, జాక నాగబాబు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న డిఏలు పిఆర్సిలు వెంటనే అమలు చేయాలి

- ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...
- టీజీ టిటి ఎఫ్ రాష్ట్ర శాఖ డిమాండ్
- 317 జీవో ఆధారంగా ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులను ఆదుకోవాలి




**నవభూమి బయ్యారం సెప్టెంబర్ 11-** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఈరోజు టీజీ టిటిఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న డిఏలు పిఆర్సిలు వెంటనే అమలు చేయాలి ఉద్యోగుల సమస్యలను




వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీకే పేట హైస్కూల్లో క్యాంపెనింగ్ చేసి రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలపై 317 జీవో ద్వారా రాష్ట్రంలో ఉపాధ్యాయులకు స్థానికతను కల్పించాలని ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన సంక్షేమ శాఖ వ్యాయామ భాషా పండితులకు న్యాయం చేయాలని పెండింగ్ లో ఉన్నటువంటి నాలుగు డిఏలు పిఆర్సిలు ప్రభుత్వ నిధులు మంజూరు చేసి రాష్ట్రంలో ఉపాధ్యాయులను ఆదుకోవాలని టీజీటీఎఫ్ రాష్ట్ర శాఖ వారు డిమాండ్ చేశారు అమ్మ ఆదర్శ పాఠశాలలో పనిచేసే టీచర్లకు నిధులు వెంటనే మంజూరు చేయాలని మా కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని ఉపాధ్యాయ వేకెన్సీలను డీఎస్సీ ద్వారా వెంటనే పూర్తి చేయాలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వీరు నాయక్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ నాయక్ జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ రవీంద్ర నాయక్ బిచ్చ నాయక్ మండల అధ్యక్షులు బాబు సింగ్ రవి చిరంజీవి రవీందర్ మల్సూర్ బాలాజీ డి ఎస్ కిషన్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజను

# ఆదుకోవడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

- ఏఐపీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేచ్చెల రంగయ్య

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని లిఅఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(%ఖఱజూఎం%)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేచ్చల రంగయ్యలి అన్నారు. నేడు లిసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(%ఖఱజూఎం%)అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(%ఖఱజూఎఎం%)రాష్ట్ర కమిటీలి ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం గురువారం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రంగయ్య మాట్లాడుతూ మంత్రులు అధికారులు పర్యటనలు చేసి హామీలు ఇచ్చిన నేటి వరకు అవి అమలుకు నోచుకోలేదని అన్నారు. మరిపెడ మండలం సీతారాంపురం, నెల్లికుదురు మండలం రావిలాల గ్రామంలో తెగిన చెరువును దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు చెప్పిన మాటలకు ఆచరణకు పొంతనలేదని అన్నారు. పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు 30000 ఆహార పంటలకు, వాణిజ్య పంటలకు 50,000 పంట నష్టం పరిహారం ఇవ్వాలని అన్నారు.తెగిన చెరువులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రెండో పంటకు నీటి వసతి కల్పించాలని అన్నారు. ఇసుక మేటలు రాళ్లు చెత్తాచెదారంతో దెబ్బతిన్న పంట భూములను మరమ్మత్తుల కోసం ఎకరాకు




లక్ష రూపాయలు కేటాయించాలని అన్నారు. చెరువులు,వాగుల పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాలను ఎత్తైన ప్రాంతాలకు తరలించాలని వారి డిమాండ్ చేశారు. వర్షాలకు సర్వం కోల్పోయిన కుటుంబాలకు మూడు నెలలు సర్కులను అందించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకనపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే ఆందోళన కార్యక్రమం చేపట్టగా తప్పదని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవితో పాటు ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న,ముందంపల్లి వీరన్న, బిళ్ళ కంటి సూర్యం తో పాటు సంఘం నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉమ్మ గాని సత్యం,పైండ్ల యాకయ్య, పల్లెల పాపారావులి తదితరులు ఈ బృందంలో పాల్గొన్నారు..

## మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ పల్వన్ కుమార్**
**జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ బుచ్చిబాబు**





**మర్పల్లి: నవభూమి :** ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ జిల్లా వ్యాధి నిరోధక టీకల అధికారి డాక్టర్ బుచ్చిబాబు మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు ఇబ్బందులు కలగకుండా మందులు సరఫరా చేయాలని అన్నారు గ్రామాల్లో నివసిస్తున్న స్థానికులకు జ్వరాలు రాకుండా ఎప్పటికప్పుడు సర్వేలు చేసి తమకు చూపించాలని సిబ్బందిని ఆదేశించారు మందులు కొరత కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ వీ బీడీ సీపీ అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ పిహెచ్సి వైద్యాధికారి విజయ్ కుమార్ డాక్టర్ శర్వయ్య సిబ్బంది పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ . దిష్టిబొమ్మ దహనం



**వికారాబాద్ సెప్టెంబర్ 12 నవభూమి జిల్లా ప్రతినిధి–** దేశ విద్రోహశక్తులతో ఏకమై భారతదేశ ఐక్యతకు బంగం కలిగేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న రాహుల్ గాంధీ ఖబర్దార్ వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, మహిళ మోర్చా జిల్లా అద్యక్షురాలు శిరీషా ,యువ మోర్చా అధ్యక్షులు చరణ్ రెడ్డి,మాలసోమారం శరణ రెడ్డి ,గొట్టిముక్కుల గోపాల్, సీనియర్ నాయకులు కేపీ రాజు, శ్రీనివాస్ రెడ్డి, పోకల సతీష్, ప్రధాన కార్యదర్శి బుస్స శ్రీకాంత్, బసవలింగం, రాములు టౌన్ ప్రెసిడెంట్ నరోత్తమ్ రెడ్డి, మాజీ ఎంపిపి విజయ్ కుమార్, మహిళా మోర్చ అధ్యక్షురాలు యాస్కి శిరీష, టౌన్ అధ్యక్షురాలు దీపిక, బీజేవైఎం నాయకులు అనిల్, వెంకట్, కార్తీక్ పాల్గొన్నారు

# వరద నిధుల ముళ్ళే ఇప్పలేదు

- ఇన్చార్జిమంత్రికి పట్టింపే లేదు
- ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న నిరాశ్రయులు







**మద్దినేని గుట్టయ్య / మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి –** గత నెల 31వ తేదీన వచ్చిన వరదలకు మైబాద్ జిల్లా అతలాకుతలమైన విషయం విధితమే. దెబ్బతిన్న రోడ్లను దెబ్బతిన్న గ్రామాలను కకావికలం చేసిన వరద ప్రాంతాలను ముందుగా ఇన్చార్జి మంత్రి సీతక్క సందర్శించివెళ్లారు. అటు తర్వాత ఈనెల మూడో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి దెబ్బతిన్న గ్రామాలను నిరాశ్రయులైన వారిని, కూలిపోయిన ఇళ్లను దెబ్బతిన్న రోడ్లను, తెగిపోయిన చెరువులనుపరిశీలించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో దాదాపు 500 కోట్ల నష్టం జరిగి ఉండవచ్చునని చెబుతూ ప్రస్తుతం నిరాశ్రయులను ఆదుకోవడం కోసం తక్షణ సహాయంగా ఐదు కోట్లలో విడుదల చేశారు. ఆ నిధులను వెంటనే ఇల్లు మునిగిపోయిన వారికి, ఇల్లు దెబ్బతిన్న వారికి నిరాశ్రయుల మిగిలిన వారికి తక్షణం ఒక్కొక్క కుటుంబానికి 10000 ఇవ్వాలని చెప్పినప్పటికీ. నేటికీ సీఎం ఇచ్చిన నిధులనుండి ఒక్క పైసా కూడా బాధితుల చెంతకు చేరలేదు. ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు, స్వచ్ఛంద సంస్థలు మాత్రమే ముందుకు వచ్చి ఆర్థిక సాయం, సరుకులను అందజేశారు, పోలీస్ శాఖ, ఫారెస్ట్ శాఖ కూడా నిరాశ్రయులకు చేదోడు వాదోడు అయ్యారు. కానీభరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం, బాధితులు ఆదుకోవాల్సిన ప్రభుత్వం నేటికీ ఎలాంటి సహకారం అందించకపోవడం ఏమిటని బాధితులతో పాటు రాజకీయ పార్టీలు కూడా ప్రశ్నిస్తున్నాయి. సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ఆదుకుంటామని తక్షణ సాయం కూడా ఇస్తున్నామని చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయి తప్ప ఆచరణలో బాధితుల వద్దకు చేరలేదు. ఐదు కోట్ల రూపాయలు దేని కి కర్చు చేస్తారో దానికున్న నిబంధనలేమిటో బాహ్య ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం ఉంది సీఎం ప్రకటించిన ఐదు కోట్ల సంబంధించి నేటికీ సమాచార శాఖ సంబంధించి డిపిఆర్ఓ నుండిఈ నిధులు సంబంధించి ఏ గ్రామాల్లో ఎవరికి ఇచ్చాము అనేది నేటికీ మీడియాకు ఇవ్వలేదు , సీఎం రేవంత్ రెడ్డి నేరుగా మూడిళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని 215 పశువులు మృతి చెందాయని, 30 వేల ఎకరాలలోపంట నష్టం జరిగిందని, 15 కచ్చా ఇల్లు కూలిపోయాయని, 96 పాక్షికంగా దెబ్బతిన్నాయని సిఎం స్వయంగా చెప్పినప్పటికీ వారికి కూడా ప్రభుత్వం ఎలాంటి సహాయం అందలేదు, 2015 పశువులు మృతి చెందాయని ఆ రైతులకు సంబంధించి కూడా డబ్బులు చేరలేదు. ఒక్కో పసువుకు 50 వేలు ఇస్తా అని చెప్పారు అవి కూడా రాలేదు. ఎందుకు ప్రకటించినట్లు ప్రకటించిన డబ్బులు నష్టపోయిన కుటుంబాలకు ఎందుకు ఇవ్వనట్టు అనే దానికి సంబంధించి ప్రజల్లో చర్చ జరుగుతున్నది. దెబ్బతిన్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఇన్చార్జి మంత్రి పరిశీలించారు, చివరికి కేంద్ర బృందం కూడా పరిశీలించింది, అయినా ప్రభుత్వ సహాయం అందలేదు, అసలు ప్రభుత్వం దృష్టిలో ఈ గ్రామాలు దెబ్బ తిన్నాలేదనే భావనలో ఏమైనా ఉన్నారా ఉంటే ఆ విషయమైనా బహిర్గతం చేస్తే బాగుంటుంది. ఏమి చెప్పలేదు ఏమీ ఆర్థిక సాయం అందలేదు. స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు పోలీస్ ఫారెస్ట్ శాఖ ల సహకారం లేకుంటే వరద బాధితులకు అనేక ఇబ్బందులు ఏర్పడేవి ఎందుకంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం, ఇదే సమయంలో ఇతరుల సహకారం ఉండడం నిరాశ్రయులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇన్చార్జి మంత్రిగా ఉన్న సీతక్క కూడా పట్టించుకున్నట్లుగా కనబడటం లేదు. ఎందుకంటేసీఎం తక్షణం ఇచ్చిన ఐదు కోట్లను ఇబ్బందులు పడుతున్న వారికి ఇవ్వాల్సి ఉంటుంది కానీ నేటికీ వారి దరి చేరకపోవడంలో మంత్రికి పట్టింపు కూడా లేదన్న భావనలో జిల్లా ప్రజలు ఉన్నారు. ఖమ్మంలో మాత్రం ఇంట్లో నీరు చేరిన వారికి ఇల్లు కొద్దిగా వారికి పూర్తిగా నష్టపోయిన వారికి ఒక్కో కుటుంబానికి 16,500 ఇచ్చారు. మహబూబాద్ జిల్లాలో మాత్రం పైసా ఇచ్చిన దాఖలాలు లేవు. ఎమ్మెల్యేలు కూడా పట్టింపు ఉన్నట్టుగా లేదు. మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాల్లో భారీ వరదలకు నిరాశ్రయులైన వారిని ఎమ్మెల్యేలు గుర్తించి వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందివాల్సి ఉండగా ఆ పని ఇప్పటికీ చేయలేదు, ఇదే జిల్లాలో ఉన్న బయ్యారం గార్ల మండలాలు కొన్నిచోట దెబ్బతిన్నాయి కొందరు ఈ వరదలకు నిరాశ్రయులయ్యారు వారికి ఎలాంటి సహాయం చేయించడంలో ఎమ్మెల్యే చొరవ చూపిన దాఖలాలు లేవు. నిరాశ్రయులయ్యారు దిక్కు దోచని స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని ప్రభుత్వ ఉందని భరోసా ఇవ్వడం కోసమే సీఎం అయిదు కోట్లు ఇస్తే ఆ డబ్బులను లాకర్ లోనే ఉంచారు. అవి బాధితుల వద్దకు రాలేదు. ఆ డబ్బులను తిరిగి సీఎం ఖాతాలోనే ఉంచుతారేమో, సీఎం ఎందుకు ప్రకటించినట్లు ప్రకటించిన డబ్బులను ఇప్పటివరకు ఎందుకు బాధితుల వద్దకు చేరలేదు అడిగే బాధ్యత సీఎంకు కూడా లేదా అనే ప్రశ్నలు కూడా ప్రజల నుండి వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ పట్టించుకోవాల్సిన వారు పట్టించుకోన కారణంగా వరదల వల్ల దెబ్బతిన్న కుటుంబాలు నిరాశ్రయులు గానే ఉన్నారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంది.

# వెళ్లిరావయ్యా మా బొజ్జ గణపయ్యా

- మక్దంపూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

**మెదక్ ప్రతినిధి నవభూమి–** గణాల అధిపతికి ఘనంగా పూజలు నిర్వహించి మక్దంపూర్ గ్రామస్తులు ఘనమైన వీడ్కోలు పలికారు. మెదక్ మండలం మక్దంపూర్ గ్రామంలో వినాయక శోభయాత్ర ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. ప్రతిష్ట నుండి ఐదు రోజుల పాటు వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేషుడికి ఆయ గణేష్ మండలి సభ్యులు వీడ్కోలు పలికారు. వెళ్లిరావయ్యా మా బొజ్జ గణపయ్యా అంటూ సంబరాలు చేస్తూ గ్రామంలో ని తొమ్మిది గణేష్ మండపాలకు చెందిన మండలి భాద్యులు ట్రాక్టర్ల పై ఉరేగిస్తు డప్పు చప్పుళ్ళు, భజనలతో, చిన్నారులు డీజె నృత్యాల తో పురవీధుల గుండా ఉరేగించి గ్రామ చెరువులో గణేష్ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యవారి కుచగిరి, కుమార్ గౌడ్, రజినీకాంత్, అరవింద్, మల్లికార్జున్, దయాకర్ శ్రీధర్, శ్రీకాంత్, వడ్ల సుబ్బు, మహేందర్ గౌడ్



,సుందర్, కిట్టు, మల్లేశం ,గిరి గౌడ్, ల తో పాటు గణేష్ మండపాల సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గారెపల్లి వాసి శంకర్ నాగ్‌కు ఓయూ డాక్టరేట్



**కాటారం,సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన తడుకమట్ల రమాదేవి - రమేష్ దంపతుల కుమారుడైన తడకమట్ల శంకర్ నాగ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్ర విభాగంలో డాక్టర్ బి. సంధ్యారాణి పర్య వేక్షణలో ఏ స్టడీ ఆన్ ఎవాలూయేషన్ ఆఫ్ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన అండ్ ఫార్మర్స్ పర్స్పెషన్ ఇన్ సెలెక్ట్ డిస్టిక్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఐదు సంవత్సరాల పాటు పరిశోధన చేసి విశ్వవిద్యాలయానికి,సమర్పించి నందుకు గాను,ఈ పరిశోధనను పరిశీలించిన పరీక్షల నియంత్రణ అధికారులు తేది 03/09/2024 మంగళవారం రోజున డాక్టరేట్ ప్రధానం చేస్తూ ప్రకటన విడుదల చేశారు.శంకర్ నాగ్ ప్రస్తుతం జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా బిఎస్ఎన్ఎల్ సంస్థ లో ఉద్యోగం చేస్తున్నారు.ఈ సందర్భంగా శంకర్ నాగ్ కు విశ్వవిద్యాలయ అధికారులు, గురువులు, మిత్రులు,అభినందనలు తెలియ జేశారు.అదే విధంగా కుటుంబ సభ్యులతో పాటు పుర ప్రముఖులు,మిత్రులు అభినందనలు తెలియ జేశారు.

## ఘనంగా కుంకుమ పూజ మహొత్సవం



**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 12 నవభూమి)** పట్టణంలోని స్థానిక తారక గణేష్ మండలి వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ మహొత్సవం నిర్వహించారు. అర్చకులు కిరణ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు.మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు చేశారు. అనంతరం గణనాథుడికి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిట్టంపల్లి శ్రీనివాస్, ఆవునూరు తిరుపతి, కుదిరె సతీష్, గుడికందుల నవీన్, ల్యాగల శ్రీనివాస్, తూడి కిరణ్, కుదిరే వెంకటేష్, జంగ రాములు, చిట్టంపల్లి ప్రణయ్ మహిళలు పాల్గొన్నారు.

## నిత్యాన్న ప్రసాదం పథకానికి రూ.51వేల చందా

**చొప్పదండి, సెప్టెంబర్12 (నవభూమి):** తిరుమల మెడికల్ యజమాని భీమనాతిని సత్య నారాయణ తన తల్లి తండ్రి స్మారకార్థం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘానికి "నిత్య అన్న ప్రసాదం" కొరకు 51 101 రూపాయలు శాశ్వత చందా ఇచ్చారు. సత్యనారాయణ కు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం తరపున అధ్యక్షులు మచ్చ రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా నిర్మించబోయే మార్కండేయ టెంపుల్ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని సంఘం అభివృద్ధి కోసం అందరు పాటుపడాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దూస రవి, ప్రధాన కార్యదర్శి చిందం శ్రీనివాస్, కోశాధికారి చిందం భూపతి, దూస మురళి, గౌడ ఆనంద్, సాదుల కనకయ్య, రుద్దుల మల్లేష్, ఎనగందుల వెంకటేశం, దూస రమేష్, దూస చంద్రమౌళి పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన ఎంపీవో శ్రీపతి బాపురావు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 12 (నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఎంపీవో శ్రీపతి బాపురావు పరిశీలించారు. గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులతో పాటు అదనముగా కూలీలను ఏర్పాటు చేసి ఆరోగ్య కేంద్రము (పీ హెచ్ సి) వద్ద పిచ్చి మొక్కలను తొలగించి, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా సేగ్రిగేషన్ షెడ్ కు తరలించారు. తరువాత పీహెచ్ సి ని సందర్శించి వైద్య సిబ్బందితో ఓపి మరియు ఫీవర్ కేసుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ గ్రామాల్లో విష జ్వరాలు వస్తున్నందున రోడ్లు, మురుగు కాలువలు శుభ్రంగా ఉంచాలి అని, ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండరాదు అని, మరియు దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్, బై లార్వా స్ప్రెయింగ్ చేయించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. ఎంపీవో శ్రీపతి బాపురావు మరియు , వైద్యాధికారి ముస్తఫా, పీహెచ్ సి జైపూర్ ,





పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్ మరియు గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- శంకరాంపల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**కాటారం,సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల శంకరాంపల్లి గ్రామంలో గురువారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి



వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్, కలరా,చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏంఎల్ఏచ్ పి డాక్టర్. ప్రియాంక,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,ఏఎన్ఎం లు నాగరాణి,సునిత, సరిత ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమర్జనం






**వికారాబాద్ సెప్టెంబర్ 12 నవభూమి జిల్లా ప్రతినిధి-** మోమిన్ పెట మండలు దుర్గం చెరువు గ్రామస్తులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గత 6రోజులపాటు ప్రశాంతంగా భక్తి పర్వశాలతో వినాయక పూజలు చేసిన భక్తులు ఆరు రోజుల అనంతరము ప్రత్యేక ఊరేగింపుతో డప్పు వాయిదాలతో భజన కీర్తన కీర్తనలతో కోలాటాల ఆట పోటీలతో దుర్గం చెరువులో గణేష్ నిమర్జనం జరుపుకున్నారు ఈ కార్యక్రమాని అంబేద్కర్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు పెద్దలు చిన్నలు మహిళలు పిల్లలు ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకెళ్లడం జరుగుతుంది దుర్గం చెరువు గణేష్ నిమర్జన ఎంత సంతోషంగా జరిపారు కులమత బేధాలు లేకుండా ఐకమత్యంతో కలిసి డప్పులు వాయిదాలతో ఊరేగింపుగా బయలుదేరి చెరువులో వేయడం జరిగింది వినాయకుని లడ్డును కైవసం చేసుకున మోత్కుపల్లి ప్రభు 80.100 రూపాయలకు కైవసం



చేసుకున్నారు రెండో లడ్డు కైవసం చేసుకున్న ఏరా నాగు నవీన్ 25వేల రూపాయ లకు తగ్గించుకున్నాడు గ్రామస్తుల సమక్షంలో తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శంకర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు





**వీపనగండ్ల సెప్టెంబర్ 13 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు కాలనీ, ప్రగతి నగర్ కాలనీలో గణనాథునికి ఘనంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ,, గత ఐదు రోజుల నుండి గణపతి పూజలు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కాలనీలో ప్రతి సంవత్సరం వినాయకుల ఏర్పాటు చేసి నిష్టతో భక్తి శ్రద్ధతో పూజ కార్యక్రమాలు చేపడుతున్నామని గణేష్ బృందం తెలిపారు. నిమజ్జన రోజు సాంప్రదాయమైన పద్ధతిలో నిమజ్జన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ బృందం నిర్వాహకులు, ప్రగతి నగర్ కాలనీ వాసులు మహిళలు యువతీ యువకులు, కాలనీవాసులు బాబు జగ్జీవన్ రామ్ కాలనీవాసులు కాలనీ వసూలు ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు.

## కాట్నపల్లి వినాయక మంటపంలో అన్నదానం



**చొప్పదండి,సెప్టెంబర్ 12 (నవభూమి):** కాట్నపెల్లిలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బొజ్జ గణపతి 3 వార్షికోత్సవం సందర్భంగా గురువారం అన్నదానం నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుమారుడు యోజిత్ పుట్టినరోజు పురస్కరించుకొని వినాయకుని దగ్గర పూజలు చేశారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తాజా మాజీ ఎం పి టి సి కట్టెకోల తారా లక్ష్మణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## జూదరుల బైండోవర్




**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 12 నవభూమి)** గతంలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాలలో (మూడుముక్కలు) పేకాట ఆడి కేసులు నమోదైనటువంటి పది మందిని బైండోవర్ చేయినట్లుగా పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ చేసి ముందస్తు చర్యగా మందమర్రి తహశీల్దార్ ఎదుట హాజరు పరిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రజిత, హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్‌లో భూమి కోల్పోయిన రైతులకు డబ్బులు వద్దు భూమి కావాలి

■ **ప్రభుత్వానికి భేరి రామచందర్ యాదవ్ యాదవ్ విజ్ఞప్తి**



**వికారాబాద్ సెప్టెంబర్ 12 నవభూమి జిల్లా ప్రతినిధి–** తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు ముఖ్య సలహాదారు కృష్ణారావు ఆధ్వర్యంలో ఐటీ. శాఖ అసెంబ్లీ వ్యవహారాల శాఖ మాత్యుల . రీజినల్ రింగ్ రోడ్ లో రైతుల భూములు కోల్పోయిన వారికి భూమికి భూమి ఆ జిల్లాలో గాని మండలంలో గాని ఇవ్వాలని మెమోరాండం సమర్పించారు. 11. 9. 2024 రోజున తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు ముఖ్య సలహాదారు కృష్ణారావు ఆధ్వర్యంలో రీజినల్ రింగ్ రోడ్ లో కోల్పోయిన రైతుల భూములు భూమికి బదులు భూమి మండల్ లో గాని జిల్లా ఏరియాలో కానీ కేటాయించాలని మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి వ్యవసాయదారుల పక్షాన మెమొరండం ఇస్తూ న్యాయం చేయాలని కోరడం జరిగింది. రీజినల్ రింగ్ రోడ్ లో చాలామంది వ్యవసాయదారులు తమ జీవనాధారమైన పంట భూములను కోల్పోవడం జరిగింది పేదలు నిరుపేదలు ఒకటి రెండు ఎకరాల భూమి ఉన్న వాళ్లు కూడా వాళ్ల జీవన భృతి అయిన పంటల భూములను కోల్పోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మరియు హైదరాబాద్ అభివృద్ధి కొరకు రీజినల్ రింగ్ రోడ్డు వేయటం సంతోషదాయకమే హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందితే ప్రతి ఒక్కరికి కూడా ఉపాధి మరియు జీవన భృతి కూడా లభిస్తుంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగించినందుకు ధన్యవాదాలు కాని పేదలకు నిరుపేదలకు ముఖ్యంగా వ్యవసాయదారులకు సహాయపడుట వారి జీవనాధారమైన భూమిని లాక్కోవటం జరుగుతుంది. ప్రభుత్వం కూడా వారు పేదల గురించి ఆలోచించాలి. డబ్బులు ఇస్తే డబ్బులు ఖర్చు అయిపోతవి. అందుకుగాను డబ్బులు కాకుండా భూమికి బదులుగా భూమిని జిల్లా లో కానీ మండల ఏరియాలో గాని ప్రభుత్వ భూమి ఉంటే ఓకే లేదంటే నిరుపేదలకు భూములు కొని అయినా సాగు చేసి బ్రతకటానికి తమరు రైతులకు సహాయ పడాలని కోరుచున్నాము. ఈ వినతి పత్రంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మంత్రివర్యులకు విన్నవిస్తూ పూడూరు మండలం వికారాబాద్ జిల్లా మిట్ట కంకల్ గ్రామ రైతులు వచ్చి మాతో విన్నవించుకున్నందుకు మేము ఈ వినతి పత్రం తమరికి సమర్పిస్తున్నాం ఐటి శాఖ అభివృద్ధి తో పాటు అసెంబ్లీ వ్యవహారాలు మీరే చూస్తున్నారు ముఖ్యమంత్రి వర్యులు ఐటి శాఖ అతి సమీపం కావున దయచేసి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి తమరు సలాహయిస్తూ పేద రైతులకు సహాయ పడాలని వాళ్ళ జీవనాధారం అయిన భూమిని తమరు తగిన సహాయ చేయాలని కోరడం జరిగింది మిట్ట కంకల్ గ్రామం రైతులు పూడూరు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారికి మరియు రీజినల్ రింగ్ రోడ్డు అధికారులకు విన్నవించుకున్నారు అయినా రైతు సంఘాల ద్వారా కూడా ప్రయత్నం చేయాలని మాతో చెప్పడం జరిగింది అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తప్పక రైతులను వ్యవసాయం చేసుకొని బ్రతకటానికి భూమిని చూపెట్టాలని రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది మంత్రివర్యులతో రిక్వెస్ట్ చేస్తూ అభివృద్ధి చెందిన మన వ్యవసాయం కూడా మరి రోజురోజుకు కుషించుకుపోతుంది. పంట భూములు తగ్గిపోతున్న వి. పంట దిగుబడి తగ్గిపోవుచున్నది భూములు ఏదో ఒక రకంగా ప్రాసెస్ లో పంట సాగు భూమి తగ్గుతున్నది. అందుకుగాను పేద రైతులకు భూమిని కేటాయించాలని కృష్ణారావు మంత్రివర్యులను కోరడం జరిగింది ముఖ్యంగా క్యాబినెట్ లో మీరు ముఖ్య భూమిక పోషిస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఒప్పించి త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్ లో కోల్పోయిన భూమి రైతులు తమరి సహాయం కోసం ఆర్తిస్తున్నారు దయచేసి తప్పక పేద రైతులకు నిరుపేద రైతులకు మీరు సహాయం చేయాలని కృష్ణా రావు గారు కోరారు. జిల్లా రైతు అధ్యక్షులు మధు యాదవ్ కూడా పేద రైతులకు ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రివర్యులు కోరారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్కే సాయికుమార్ రైతుల కోసం తమరు సహాయం చేయాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో నేను మాట్లాడి అన్ని విషయాలు తెలుసుకుని పేద రైతులకు ఏ విధంగా సహాయ పడగలను రీజినల్ రింగ్ రోడ్డు అధికారులకు సంప్రదించి మీకు తెలియజేస్తామని మంత్రివర్యులు హామీ ఇచ్చారు. బేరి రామచంద్ర యాదవ్ కృష్ణారావు ,మధు యాదవ్ మిట్ట కంకల్ గ్రామ మాజీ సర్పంచ్ మరియు మొగ్రి శ్యామ్ కుమార్ రైతు సంగం కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ భీమయ్య భరత్, లక్ష్మీపేట రామచంద్రయ్య కుర్మా లక్ష్మీ పేట భీమమ్మ సర్వే నంబర్ 66 మిట్ట కంకల్ పూడూరు మండల్ లో రోడ్డు హద్దురాళ్ళు వేయడం జరిగింది రైతులు ఆందోళన చెందుతున్నారు మా భూములు పోతే మేము ఎట్లా బతకాలని అంటున్నారు వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరుతున్నాం మొగ్రి సత్తయ్య, యాదయ్య రైతు సంఘాల సమాఖ్య ముఖ్య భూమికగా ఉన్న ఆర్కే సాయికుమార్ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్ రైతు సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వ తక్షణ సహాయం

■ **ప్రతి కుటుంభానికి రూ.16,500లు అందజేసిన, ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:** వరద భాదితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మణుగూరు పట్టణంలోని ప్రజాభవన్లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రజలను ఆర్ధికంగా ఆదుకోవడంతో రేవంత్ సర్కార్ ముందంజతో ఉంటుందని అన్నారు. పినపాక నియోజకవర్గంతో ఇటీవల నంభవించిన వరదల కారణంగా ఆర్ధికంగా నష్టపోయిన 2030 కుటుంబాలకు సత్వరనహాయం క్రింద ప్రతి కుటుంభానికి 16వేల 500 రుపాయాలు అందించడం హర్షనీయమని అన్నారు. వరదభాదితుల్లో మణుగూరు ప్రాంతం అధికంగా నష్టపోయిందని అన్నారు. మండల పరిది లోని అశోక్ నగర్, రైల్వే గేట్ కూనవరం, శ్రీశ్రీ నగర్, ఆదర్శనగర్ ప్రాంతాల్లో ప్రజలు అధికంగా నష్టపోయారని తెలిపారు. నేడు నష్టపోయిన కుంటుంబాలకు నష్టపరిహారం అందజేయడం జరిగిందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగానే మణుగూరు ప్రాంతం నీటమునిగిందని అన్నారు. అనాలోచితంగా నిర్మించిన చెక్ డ్యాంలు, సింగరేణి వరద కారణంగానే మణుగూరు జలమయమైందని ఆరోపించారు. నష్టపరిహారం వివరాలు మణుగూరుతో 1817. ఆళ్లపల్లి 01, అశ్వాపురం 202. బూర్గంపాడు 08, పినపాకలో 20 కుటుంబాలు వరదల కారణంగా నష్టపోయారని తెలిపారు. అదేవిధంగా వరదల కారణంగా మరణించిన ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు 5లక్షల నష్టపరిహారం అందించామని, వారి కుటుంభాలకు కాంగ్రేస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అదేవిదంగా నష్టపోయిన పశునంపడకు 50వేల ఆర్ధిక సహాయం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా వరదల వల్ల పూర్తిగా అవాసాల కోల్పోయిన కుటుంబాలకు త్వరలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లతో వారికి అవకాశం కల్పిస్తామని అన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, మణుగూరుకు మరోమారు వరదముంపుకు గురికాకుండ కట్టువాగు, తోతువాగు, కొడిపంజలు వాగుతో పడికతీత పనులు యుద్ధ ప్రతిపాధి కన చేయిస్తానని, అదేవిదంగా గైడ్వాల్స్ నిర్మిస్తానని హామి ఇచ్చారు. అదేవిదంగా నియోజకవర్గంతో పంటనష్టంపై అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, నష్టపోయిన ప్రతిరైతుకు ఏకరానికి 10వేల రుపాయాలు సహాయం అందిస్తామని తెలిపారు.

## గణపతి నవరాత్రుల ఉత్సవాలలో చిన్నారుల్లో భక్తి భావం

**జన్నారం,నవభూమి:-** మండలంలోని అన్ని గ్రామాల్లో పట్టణంలో వీధి వీధిలో వినాయక మండపాల్లో నిత్యం అంగరంగ వైభవంగా పూజలు జరుగుతున్నాయి భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉట్టిపడుతున్నాయి. వినాయకునికి తిరొక్క పూలతో దండలు వేస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ పెద్దలు చిన్నారులు అందరూ భక్తిలో తేలియాడుతున్నారు. వినాయక మండపాల్లో చిన్నారుల భక్తిపారవశానికి మండపాలు సందడిగా మారుతున్నాయి. కొందరు చిన్నారులు వారిలో ఉన్న భక్తిని వారి మాటల్లో తెలిపారు.

కే హిమశ్రీ నేను నిత్యం పూలతో దండలు అల్లి మండపానికి వచ్చి వినాయకుని సేవలో పాల్గొంటాను ఉదయం సాయంత్రం వేళల్లో
వినాయకుని భక్తి పాటలతో పరవశించిపోతాను

వైష్ణవి కే, నేను ప్రతి సంవత్సరం వినాయకుని కి పూజలు చేస్తుంటాను మా వీధిలో ఉండే చిన్నారులం అందరం కలిసి వచ్చి మండపం వద్ద జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటాను ఈ సంవత్సరం కూడా నిత్యం వినాయకుని దగ్గర పూజలు చేయడం ఎంతో ఆనందంగా ఉంది.

రిషి వర్ధన చారి నేను మా అక్క తమ్ముడితో కలిసి నిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో మండపం దగ్గరే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటాను.పూజా కార్యక్రమాలు అయిపోయాక భక్తులు పూజారి ఇచ్చే తీర్థ ప్రసాదాలు ఎంతో ఇష్టంగా తింటాను

## సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక వినాయకుడు-అదనపుకలెక్టర్ మోతీలాల్



**(మంచిర్యాల సెప్టెంబర్ 12 నవభూమి)** సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక గణపతి పూజా అని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో చున్నం బట్టి వాడలో అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్,అంజనిపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వేడుకలా జరుపుకోవడం మన సంప్రదాయానికి ప్రతీక అన్నారు. లోక క్షేమం కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎండి పిల్లి రవి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఎస్ కిషన్, సదానందం, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శవానికి రీ-పోస్టుమార్టం



**నర్సాపూర్ నవభూమి:** కౌల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగి మృతిపై పోలీసులు రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఆగస్టు 26వ తేదీన సుభాష్ అనే 50 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగి అనారోగ్యంతో మృతి చెందారు, అయితే భర్త మృతిపై భార్య శోభ అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయగా, గురువారం సీఐ రాజశేఖర్ రెడ్డి, తహసిల్దార్ గఫర్ మియా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఖననం నిర్వహించిన మృతదేహాన్ని వెలికి తీసి రీ పోస్టుమార్టం నిర్వహించారు. మెదక్ ఏరియా ఆసుపత్రి నుంచి వచ్చిన వైద్యులు, ఫోరెన్సిక్ వైద్య బృందం ఇన్వెస్టిగేషన్ నిర్వహించారు. పూర్తిస్థాయి నివేదిక అధికారులకు సమర్పిస్తామని తెలిపారు

## ర్యాలమడుగులో ఘనంగా వినాయక నిమజ్జోత్సవం

### ■ గణనాథునికి వీడ్కోలు పలికిన మండలి భాద్యులు





**మెదక్ ప్రతినిధి నవభూమి:** మెదక్ మండల పరిధిలోని ర్యాలమడుగు గ్రామంలో మంజీరా యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిష్టించి ఐదు రోజులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జనం గావించారు. గురువారం ర్యాలమడుగు గ్రామంలో మంజీర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడి ని నిమజ్జనానికి గుర్రపు బొమ్మల బండి పైన గణనాథుని గ్రామంలో ఊరేగింపడం నిర్వహించారు.

గత ఐదు రోజులు వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేషుడికి గణేష్ మండలి సభ్యులు వీడ్కోలు పలికారు. వెళ్లిరా గణపయ్యా అంటూ సంబరాలు చేస్తూసాగనంపారు. శ్రీ సాయి గణేష్ మండలి, మంజీరా యూత్ గణేష్ మండలి గణనాథుల నిమజ్జనం నేపథ్యంలో చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. బాణాసంచ కాల్చి, డప్పుల వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో వినాయకుడిని ఊరేగించి గ్రామ శివారులోనిపసుపులేరు లో గణేష్ నిమజ్జనం గావించారు. కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు శ్రీశైలం, రాజు,కేశవ్ రెడ్డి , నిఖిల్ గౌడ్ , వంశీ, వేణు రెడ్డి , అశోక్, ఉదయ్, సిద్దార్థ్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్, యశ్వంత్ రెడ్డి, రవి, కార్తీక్, శివసాయి, మహేష్, అలీం, విక్రమ్, గోపాల్, యోగి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాల వద్ద కుంకుమ పూజలు,అన్న ప్రసాదాలు,భజనలు

**కాటారం,సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో పలు గ్రామాలలో వీధి వీధిన గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం రోజున సబ్ స్టేషన్ పల్లె గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో బాగంగా ప్రత్యేక పూజలు,భజన, కీర్తనలు చేసారు. ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించి, మాచర్ల వెంకటస్వామి,కొట్టే వెంకటస్వామి దంపతుల ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గౌరోజు శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రుల్లో బాగంగా ఆరవ రోజు గారెపల్లి గ్రామం లోని లక్ష్మీ దేవర ఆలయం లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కాటారం మాజీ ఎంపీటీసీ తోట రజిత - జనార్దన్ దంపతుల ఆద్వర్యం లో మహా అన్నప్రసాద వితరణ చేసారు.ఈ మండపం వద్ద గణపతికి 51 కేజీ ల లడ్డు ను నైవేద్యంగా పెట్టారు.ఈ లడ్డూను నవరాత్రులు తర్వాత లక్కీ డిప్ ద్వారా తీయబడునని కమిటీ సభ్యులు తెలిపారు. రుసుం 10/- చెల్లించి గణేష్ మండపం వద్ద పేరు నమోదు చేసుకో గలరని మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు.రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కూడా గణపతికి ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆదర్శనగర్ గణేష్ మండపం వద్ద కాలని వాసులు గణపతికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.గారెపల్లి హనుమాన్ టెంపుల్ లో ఏకాహం (24 గంటల భజన) కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం పీచర రామకృష్ణా రావు,సంతొషం శ్రీనివాస్ రెడ్డి,చల్ల జక్కిరెడ్డి,బండం తిరుపతి రెడ్డి,రత్న చిన్న సమ్మిరెడ్డి దంపతుల ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.చింతకాని శ్రీ చెన్న కేశవ స్వామి దేవాలయంలో గురువారం చెన్నకేశవ సారస్వత భజన మండలి, చెన్నకేశవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో (ఏకాహం) 24 గంటల భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కాటారపు లాస్య - రాకేష్ ధపతుల ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.చింతకాని క్రాస్ గణేష్ నగర్ గణపతి మండపం వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. చిదీనపల్లి గ్రామ పంచాయతీ దంతలపల్లి గ్రామంలో గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏకాహం నిర్వహించి అన్నప్రసాద వితరణ చేసారు.ఆరవ రోజు గణపతి పూజా కార్య క్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


























## వినాయకుని నిమజ్జనం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**పాపన్నపేట:నవభూమి:** మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల లో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు వినాయక నిమజ్జనాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేఘ్య నాయక్, ఉపాధ్యాయులు జనార్ధన్, మల్లేశ్, లావణ్య స్వయంగా గ్రామ కోమటి చెరువులోకి వినాయకుని తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

## స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ దాతల సాయంతో విద్యార్థికి ఆర్థిక సాయం



**వాజేడు సెప్టెంబర్ 12 నవభూమి :-** ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగూరు గ్రామంలో 3 తరగతి చదువుతున్న ఇండ్ల సుశాంత్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో చదువుతున్నాడు గత పది రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా పరిస్థితి విషమించడంతో భద్రాచలంలోని ప్రైవేట్ వైద్యశాలలో అడ్మిన్ చేయడం జరిగింది.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని వైద్యులు సూచించారు.ఇప్పటి వరకు చేయూత ఫౌండేషన్ చిడెం సాయి ప్రకాష్ ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిరా దేవి, కుర్సం విజయ్,తోటి ఉపాధ్యాయులు దాతల సహకారంతో 30 వేల రూపాయల వరకు ఆర్థిక సాయం అందజేశారు.వారి తల్లిదండ్రులైన ఇండ్ల రాజ్ కుమార్ సత్యవతి దంపతులు తమ కుమారుడి ప్రాణాలు కాపాడాలని ప్రాధేయపడుతూ, తోచిన సహాయం చేయవలసిందిగా కోరుతున్నారు. ఆదుకునే వారు ఎవరైనా ఉంటే ఫోన్ పే నెంబర్ 8985607829 ఇండ్ల ముత్తయ్య వివరాలకు చేయూత ఫౌండేషన్ 8985394546 సంప్రదించగలరు.చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండేషన్ ధన్యవాదములు తెలియచేశారు

## ఏ సి ఆర్ భృంగీ విద్యాసంస్థల లో ఏర్పాటు చేసిన ఘననాథుడి కి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ ప్రమీల చంద్రశేఖర్



**వికారాబాద్: సెప్టెంబర్ 12 నవభూమి జిల్లా ప్రతినిధి-** వినాయక నవ రాత్రుల సందర్భంగ ఏ సి ఆర్ భృంగీ ఇంటర్నేషనల్ స్కూల్ లోఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేసారుమాజీ మంత్రివర్యులు విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్. ఎ. చంద్రశేఖర్ ప్రమీల చంద్రశేఖర్ ఈ సందర్భంగా వినాయకుని కృపా కటాక్షాలు అందరిపై ఉంచి సుభిక్షంగా ఉంచాలని వారు ఆకాంక్షించారు కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు



**మంచిర్యాల జిల్లా భీమారం సెప్టెంబర్ 12( నవభూమి ):** భీమారం మండలం కేంద్రం లోని గణేష్ నిమజ్జనం ఉత్సవంలో భాగంగా నిమజ్జనం చేసే స్థలం కొత్తగూడెం లోని కొత్తచెరువును పరిశీలించి నిమజ్జనానికి సంబంధించి తగిన జాగ్రత్తలు మరియు ఏర్పాట్లు గురించి భీమారం ఎమ్మార్వోసదానందం పంచాయతి సెక్రటరీ కృష్ణమూర్తి తో భీమారం ఎస్సై బి.రాములు పరిశీలించారు

## తెలంగాణ రాష్ట్రానికి మరో మూడు వైద్య కళాశాల లు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కింది

### మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు



**మోమిన్‌పేట సెప్టెంబర్ 12 ( నవభూమి)-** తెలంగాణ రాష్ట్రానికి మరో మూడు వైద్య కళాశాలలు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకే దక్కుతుందని మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు పేర్కొన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిన గత పాలకులకు చెంప పెట్టు లాగా మారిందని మూడు మెడికల్ కాలేజీలు మంజూరు చేయించడం చూస్తుంటే వారి కడుపులో మంట కనబడుతుందని ఆయన ఆరోపించారు పది సంవత్సరాల పాటు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కాలయాపన చేశారని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తూ ఉండడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా బి.ఆర్.ఎస్ నాయకులు తమ వ్యవహార శైలి మానుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహాలు సూచనలు క్రీస్తు సహకారం అందించాలని ఆయన సూచించారు

## కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్



**నవభూమి మోమిన్పేట్ ప్రతినిధి-** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఈరోజు కాంగ్రెస్ గుండాలు కౌశిక్ రెడ్డి ఇంటిపై రాళ్లు, కోడి గుడ్లతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? ఎమ్మెల్యే గాంధీని అతడి అనుచరులను కౌశిక్ రెడ్డి ఇంటి మీదకి వదిలి కౌశిక్ రెడ్డిని మాత్రం హౌస్ అరెస్ట్ చెయ్యటం ఏంటి?? హౌస్ అరెస్ట్ లో ఉన్న కౌశిక్ రెడ్డి మీదకి కాంగ్రెస్ గుండాలు వెళ్ళటం గేట్లు, గోడ దూకి మరి దాడికి పాల్పడటం ఏంటి?? ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి

## తపస్ మండల నూతన కమిటీ ఎన్నిక



**నర్సాపూర్ నవభూమి:** కౌల్చారం మండలానికి సంబందించి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)కౌల్చారం మండల శాఖ అధ్యక్షులుగా జలా సిద్దిరాములు( కొంగోడు ప్రాథమిక పాఠశాల ), ప్రధాన కార్యదర్శిగా డి. శ్రీనివాస్ ( జడ్.పి.హెచ్.ఎస్ రంగం పేట్ ) కోశాధికారి గా పి సతీష్,మండల ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, కిషన్, శోభరణి, కార్యదర్శులుగా రాజు, వి.భవాని, సరితలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిద్దిరాములు ,డి. శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మెదక్ మండలంలో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘము యొక్కరాష్ట్ర, జిల్లాశాఖఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు, విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని తెలియజేశారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మీ ఆశయాలను సాధిస్తాం

### సిపిఎం పార్టీ కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య



**కురవి సెప్టెంబర్ 12 నవభూమి:** మండల కేంద్రంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సిపిఎం కురవి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక గుడి ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య, ఆమెడ నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం ఎస్ఎఫ్ఐ నుండి సిపిఎం జాతీయ కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందించాడని నిత్యం పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతూ ఈ రోజు మృతి చెందారు అని వారు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో,సిపిఎం నాయకులు మాలోతు కిషన్ నాయక్, గంధసిరి జ్యోతిబసు, శరత్,రాజు, మల్లమ్మ, భవాని,వెంకన్న, రాజు,ఓంజి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు

**నర్సాపూర్ నవభూమి:** కౌల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోమండల స్థాయి ఆటల పోటీలు బుధవారం నాడు ప్రారంభం కాగా ఈ క్రీడా పోటీలకు మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులను జిల్లా స్థాయిలో పాల్గొనుటకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కౌల్చారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ సింగ్, శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్, కాజా పాషా, నవీన్, రుక్మిష్ ,స్వప్న, చందన సిఆర్పి చౌరిగారి సాయికుమార్ మండల వనరుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

